## క్లుప్తంగా

### 'హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'


నల్లగొండ శ్రీనివాస్

చాదర్‌ఘాట్: దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు నల్లగొండ శ్రీను ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ. 6 వేలకు పింఛన్ పెంపు, ఉచిత రవాణా, నాలుగు శాతం ఉద్యోగుల భర్తీ, స్థానిక సంస్థలలో ప్రాతినిథ్యం తదితర హామీలను విస్మరించిందన్నారు. చట్టం అమలు కోసం ఇప్పటి వరకు రాష్ట్ర సలహా బోర్డు, జిల్లా కమిటీలు వేయలేదని దివ్యాంగులకు ఐదు శాతం అన్ని పథకాలలో ఇవ్వాలని ఆదేశాలు ఉన్నా గ్రామ స్థాయిలో ఇందిరమ్మ ఇళ్లు, ఇతర పథకాల్లో ఎక్కడా అమలు కాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఇస్తున్న ఉచిత రవాణా దివ్యాంగులకు ఇవ్వక పోవడం అన్యాయమన్నారు.

### విరాళం అందజేత


విరాళం అందజేస్తున్న మధుర ఉపేందర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శివసూర్య రామాలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి బుధవారం రూ. లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వక్కలంక శ్రీనివాస్, జగని రామూర్తి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

### త్వరలో రేషన్‌కార్డుల పంపిణీ


నర్సింగ్‌రాజు

చాదర్‌ఘాట్: ఈ నెల 26వ తేదీ తర్వాత కొత్త రేషన్‌కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని మలక్‌పేట సర్కిల్-1 ఏఎస్ఓ నర్సింగ్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం 23000 దరఖాస్తులు రాగా 8642 దరఖాస్తులు అప్రూవల్ అయ్యాయని మిగతా వాటిని వచ్చేనెల 10వ తేదీలోపు జీహెచ్ఎంసీ అధికారులతో పరిశీలన పర్తి చేస్తామన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతి

చంచల్‌గూడ: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మాదన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. యాఖుత్‌పురాలోని లబ్బైక్ హోటల్ వద్ద విఘాతజీవిగా ఉడిఉన్నట్లు గుర్తించిన పెట్రోలింగ్ పోలీసులు పరీక్షించగా అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు.

### వ్యక్తి అదృశ్యం


కాళిదాస్

చంచల్‌గూడ: ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మాదన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మాదన్నపేటలో నివాసముండే కాళీదాస్ (46) గత సోమవారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. రెండ్రోజులైనా ఎంతకీ రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు

### దాడికి పాల్పడిన పలువురి రిమాండ్

మలక్‌పేట: బస్తీలో అర్ధరాత్రి వీరంగం సృషించి పలువురిని గాయపరచిన వారిని బుధవారం రిమాండ్‌కు తరలించారు. మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేష్ వివరాల ప్రకారం.. గడ్డిఅన్నారం బస్తీలో సోమవారం అర్ధరాత్రి బస్తీ దావాఖానా ఎదురుగా ఉన్న లైన్‌లో హరి శంకర్, అభిలాష్, విశ్వేశ్వర్, అరవింద్ మాట్లాడుకుంటుండగా అదే ప్రాంతానికి చెందిన సాయి, మరో ఇద్దరు స్నేహితులతో కలిసి బైక్‌పై వెళ్తుండగా నెమ్మదిగా వెళ్లాలని వారు సూచించడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. కాసేపటి తర్వాత నరేష్ అలియాస్ నాచ్, బాబు, వంశీ, సురేష్ అనే యువకులు అక్కడికి చేరుకుని కర్రలు, రాడ్లతో వారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. వారించబోయిన బస్తీ వాసులను కూడా దాడిచేశారు. బాధితుల ఫిర్యాదు మేర కేసు నమోదు చేసుకున్న పోలీసులు దాడికి పాల్పడ్డ వారిని రిమాండ్‌కు తరలించారు.

### కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.43, వంకాయ రూ.18, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.65, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.23, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.18, క్యారెట్ రూ.40, దొండ రూ.20, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.22, గోకరకాయ రూ.40, దోసకాయ రూ.15, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.18, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.26, మునగ రూ.28, కందగడ్డ రూ.50, బీట్‌రూట్ రూ.28.

# 'అత్యవసరానికీ' అవస్థలే!

- ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డులో కానరాని మూత్రశాలలు
- రోడ్డు పక్కనే మూత్ర విసర్జనతో కంపు కొడుతున్న వైనం



ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డులో బహిరంగంగా మూత్రవిసర్జనతో దుర్వాసన రావడంతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

నాగోలు: బహిరంగ మూత్ర విసర్జన రహిత నగరంగా మారుస్తామని చెబుతున్న అధికారులు, ప్రజాప్రతినిధుల హామీలు ఆచారణలో మాత్రం అమలు కావడం లేదు. స్వచ్ఛ హైదరాబాద్ పేరుతో అధికారులు హడావుడి చేస్తున్నారు తప్ప మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులను పట్టించుకోవడం లేదు. నగరంలో జనాభాకు తగినన్ని పబ్లిక్ టాయిలెట్లు లేవు. సెంట్రల్ పబ్లిక్ హెల్త్ అండ్ ఎన్విరామ్‌మెంటల్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్ నిబంధనల ప్రకారం నగరంలో ప్రతి కిలో మీటరుకు ఇక పబ్లిక్ టాయిలెట్ ఉండాలి కానీ నగంలో ఎక్కడ కనిపించడం లేదు. ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డు, నాగోలు చౌరస్తా, కొత్తపేట చౌరస్తా దగ్గరలో మూత్రశాలలు అందుబాటులో లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

#### అక్కడే స్టాప్..

ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డుకు తెలుగు రాష్ట్రాల నుంచి నగరానికి వచ్చే ప్రధాన మార్గం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు ఇతర వాహనాల అక్కడే ప్రయాణికులను దింపుతారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు మూత్ర విసర్జన చేసే అందుకు దగ్గరలో సులబ్ కాంప్లెక్స్‌లో అందుబాటులో లేకపోవడంతో రోడ్డు మీదనే కానిచ్చేస్తున్నారు. ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డులో, ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ బైక్ సైడ్ ఉన్న రోడ్డులో నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అక్కడ కొంతమంది డ్రైవర్లు, ప్రయాణికులు బహిరంగంగానే మూత్ర విసర్జన చేస్తున్నారు. దీంతో అక్కడ నుంచి వెళ్లే ప్రయాణికులు, పాదచారులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

#### నిర్వహణ లేక..

వివిధ ప్రాంతాల్లో నిర్మించిన చాలా మూత్రశాలలు సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. నీటి సరఫరా లేకపోవడం, శుభ్రత లేకపోవడం, చెత్త పేరుకుపోవడం, తలుపులు విరిగిపోవడం వంటి సమస్యలు చాలా పబ్లిక్ టాయిలెట్లలో కనిపిస్తున్నాయి. ఈ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మూత్రశాలలు అధికారులు మూసేశారు. ప్రయాణికుల ఇబ్బందుల దృష్టిలో పెట్టుకుని ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డు దగ్గర సులబ్ కాంప్లెక్స్ అందుబాటులో తీసుకురావాలని కోరుతున్నారు.

## ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి


రక్షణ కిట్లు అందజేస్తున్న కార్పొరేటర్, డీసీ

నాగోలు: పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే మన ప్రాంతం బాగుటుందని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్, జీహెచ్ఎంసీ సరూర్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత అన్నారు. బుధవారం కొత్తపేట డివిజన్‌లోని జీహెచ్ఎంసీ కార్మికులకు రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ చందన, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య, జవాన్ వినోద్, సూపర్‌వైజర్లు ప్రేమ్, అఖిల్, శివ పాల్గొన్నారు.

#### వీవీనగర్ కాలనీలో..

చైతన్యపురి: పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి సూచించారు.గడ్డిఅన్నారం డివిజన్ వీవీనగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన సరూర్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాతతో కలిసి పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డీఈ చందన, సూపర్‌వైజర్ బుచ్చయ్య, ఎస్ఎఫ్ఏలు పాండు, యాకయ్య, సాయి పాల్గొన్నారు.


పీపీఈ కిట్లు అందజేస్తున్న కార్పొరేటర్, డీసీ సుజాత

## రహదారులపై నీరు నిలవకుండా చర్యలు

సైదాబాద్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రహదారులపై నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నామని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆమె జీహెచ్ఎంసీ, వాటరవర్క్ అధికారులు, సిబ్బందితో కలిసి సైదాబాద్‌లోని పలు కాలనీల్లో పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పలు ప్రాంతాల్లోని రహదారులపై ఏర్పడిన గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. అదేవిధంగా డ్రైనేజీలలో ఎప్పటికప్పుడు పూడిక తీయాలని అన్నారు.


రహదారిపై ఏర్పడిన గుంతను పరిశీలిస్తున్న అరుణరవీందర్‌రెడ్డి

## ఎంపీ ఈటలకు కృతజ్ఞతలు


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వనస్థలిపురం: విజయవాడ జాతీయ రహదారిపై చింతలకుంట నుంచి ఆటోనగర్ వరకు ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ నిర్మాణం గురించి మంగళవారం జరిగిన పార్లమెంట్ సమావేశంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రస్తావించారని బీజేపీ ఎల్‌బీనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి అన్నారు. బుధవారం వనస్థలిపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్‌బీనగర్ ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండడం కోసం ఇప్పుడు జరుగుతున్న అండర్ పాస్ బ్రిడ్జి పనులను వెంటనే ఆపి ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ కోసం డీపీఆర్ తయారు చేయించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎంపీ ఈటలకు ఎల్‌బీనగర్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అండర్‌పాస్ నిర్మాణంతో కాలనీలకు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతాయని, వ్యాపారాలు మూతపడి ప్రజలు ఉపాధి కోల్పోతారన్నారు. ఈ సమావేశంలో రవిందర్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, క్రాంతిగౌడ్, రాజేష్ చౌదరి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు


మహ్మద్ ఖాజా ఇన్‌కేషాఫ్ అలీ

మలక్‌పేట: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జీహెచ్ఎంసీ సర్కిల్-6, మలక్‌పేట డిప్యూటీ కమిషనర్ మహ్మద్ ఖాజా ఇన్‌కెషాఫ్ (ఎంకేఐ) అలీ అన్నారు. అక్బర్‌బాగ్ డివిజన్ బీ-బ్లాక్‌లోని సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ పరిధిలోని శాఖలను సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను సజావుగా కొనసాగించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. నాలాల పూడిక తీత, వర్షపు నీరు సాఫీగా పారేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. వర్షాలకు మూసీ పరీవాహక ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కమర్షియల్ దుకాణాదారులు కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేకుంటే దుకాణాలను సీజ్ చేస్తామన్నారు.

### నేడు మార్కెట్‌కు సెలవు

చాదర్‌ఘాట్: మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు నేడు సెలవు ఉన్నట్లు స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ చిలుక నర్సింహారెడ్డి తెలిపారు. గురువారం అమావాస్య ఉండటంతో మార్కెట్‌కు సెలవు ప్రకటించామని శుక్రవారం యథావిధిగా మార్కెట్ కొనసాగుతుందన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు


స్థానికులతో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: శ్రావణమాసంలో నిర్వహించే బోనాల పండుగలను అమ్మవారి దేవాలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. హయత్‌నగర్ పరిధిలోని వినాయక్‌నగర్‌కాలనీలో బుధవారం ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాలతో రోడ్లన్నీ ధ్వంసమై గుంతలమయంగా మారాయని బోనాల నేపథ్యంలో రోడ్ల అభివృద్ధికి రూ.14 లక్షల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వప్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, కాలనీవాసులు రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి, భానుగౌడ్, సురేష్, సోమిరెడ్డి, బాల్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీసీల చైతన్యమే లక్ష్యం

నాగోలు: పల్లెబాటలో బీసీలను చైతన్య పరిచి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని మన ఆలోచన సాధన సమితి(మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్‌రావు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దపూర బ్రహ్మయ్య అన్నారు. బుధవారం నాగోలులోని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో ఉండే ప్రజలను చైతన్యం చేసేందుకు గతంలో 35 అసెంబ్లీ 137 గ్రామాల్లో జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఆగస్టు 3 నుంచి రెండో విడత మాస్ జెండా కార్యక్రమాన్ని ఒక మండలానికి 9 చొప్పున ఎగురవేయాలి సూచించారు. ఒకే రోజు 35 అసెంబ్లీ గ్రామాలలో మండలాలలో జీహెచ్ఎంసీ పరిధిలో పట్టణాలలో 324 జెండాలు ఒకేరోజు ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహాగౌడ్, దొంత ఆనందం, పూస నరసింహ, శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ గౌడ్ , దేవేందర్ జి చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్, దశరథసాగర్, పెండెం లక్ష్మణ్, బాలరాజు యాదవ్, దశరథ రజక, నరహరి చారి, సత్యనారాయణ, శంకర్, రమేష్ బాబు, కృష్ణయ్య పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న నాయకులు

## పడకేసిన పారిశుద్ధ్యం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ పరిధిని పలు కాలనీల్లోని అంతర్గత రహదారులపై మురుగు పారి దోమలు, ఈగలకు ఆవాసాలుగా మారాయి. ఎన్‌టీఆర్‌నగర్ సమీప కాలనీల్లో డ్రైనేజీ మ్యాన్‌హోళ్ల నుంచి మురుగు బయటకు పారి దుర్గంధంగా మారుతోంది. సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులతో మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## కోలుకుంటున్న ఫుడ్ పాయిజన్ బాధితులు


బాధితురాలిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆర్‌టీసీ కాలనీలో ఓ కుటుంబం తిన్న ఆహారం విషతుల్యమై ఒకరు మృతిచెందగా మరి కొందరు ఆసుపత్రి పాలైన సంఘటన తెలిసిందే. ఈ ఘటనలో కండక్టర్ అనంత శ్రీనివాస్ యాదవ్ మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు మరో తొమ్మిది మంది చింతలకుంటలోని హిమాలయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వారు కోలుకుంటున్నారని డైరెక్టర్ డా.వినయ్‌రెడ్డి తెలిపారు. బాధితుల నుంచి శాంపిల్స్ సేకరించి పరీక్షకు పంపించామన్నారు. కాగా కుటుంబ సభ్యులందరూ ఆసుపత్రిలో ఉండడంతో శ్రీనివాస్ మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించి పోస్టుమార్టం నిమిత్తం అక్కడే ఉంచారు. కుటుంబ సభ్యులు డిశ్చార్జి అయిన తర్వాతనే శ్రీనివాస్ మృతదేహాన్ని అందజేయనున్నట్లు సమాచారం.

#### ఎమ్మెల్యే పరామర్శ..

ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బుధవారం ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరామర్శించారు. స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

### నివాళి


చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

మన్సూరాబాద్: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన చంద్రశేఖర్ ఆజాద్, లోకమాన్య బాల గంగాధర్ తిలక్ జయంతి వేడుకలను మన్సూరాబాద్‌లోని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. స్వరాజ్యం నా జన్మహక్కు అనే సందేశంలో దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. నేటి యువత ఆ మహనీయులు మార్గంలో నడుస్తూ సమాజ సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌గౌడ్, వంగ మధుసూధన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, దామోదర్‌గౌడ్, గీతారెడ్డి, హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్య వైశ్యులు కేవలం సమాజ సేవలోనే కాకుండా రాజకీయాల్లోనూ రాణించాలని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ కాచం సత్యనారాయణ, ఇంటర్నేషనల్ వాసవీ మహిళా సమాఖ్య ఫౌండర్ ఉప్పల రాజ్యలక్ష్మి అన్నారు. ఇంటర్నేషనల్ వాసవీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆగస్టు 3న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే వైశ్య రాజకీయ రణభేరి ఛలో హైదరాబాద్ పోస్టర్లలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం జరిగే వైశ్య రాజకీయ రణభేరి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత పాలకులు కేవలం ఆర్యవైశ్యులను ఓటు బ్యాంకుగా వాడుకొని పబ్బం గడిపారని ఆర్యవైశ్య జనాభా ప్రకారం అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి కల్పన, సరిత, సంతోషి, మాధవి, పద్మ, వాణి పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి


పాఠశాలను మూయించి నిరసన తెలుపుతున్న ఏఐవైఎఫ్ నాయకులు

సైదాబాద్: ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీఉల్లా ఖాద్రీ డిమాండ్ చేసారు. విద్యా రంగ సమస్యల పరిష్కారాల డిమాండ్‌తో వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన తెలంగాణ వ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా ఏఐవైఎఫ్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆయన సంఘం నాయకులతో కలిసి సైదాబాద్, ఐఎస్‌సదన్ డివిజన్‌ల పరిధిలోని పలు విద్యాసంస్థలను మూసివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మేంద్ర, షేక్ మహమూద్, శ్రీమాన్, శ్రీకాంత్, శ్రీనివాస్, వంశీ, అరుణ్ పాల్గొన్నారు.

#### పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

నాగోలు: వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం ఎల్‌బీనగర్, సరూర్‌నగర్, హయత్‌నగర్ పరిధిలోని నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గ్యార క్రాంతి కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ విద్యాలయాల నిర్మాణం శూన్యమని నేటికీ విద్యార్థులు మౌలిక సదుపాయాలు లేకపోవడం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేక తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించడానికి వెనకడుగు వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్, అభిలాష్, మిధున్, తరుణ్, శ్రీను పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విద్యార్థి సంఘం నాయకులు

#### ఎల్‌బీనగర్‌లో..

మన్సూరాబాద్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ ఎల్‌బీనగర్‌లో బుధవారం ప్రశాంతంగా జరిగింది. ఎల్‌బీనగర్‌లోని పలు విద్యాసంస్థలు మూయించారు. ఎఐఎస్ఎఫ్ హయత్‌నగర్ మండల కార్యదర్శి బొంగు అరుణ్‌కుమార్‌గౌడ్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వంశీల ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదుట నిరసన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, ఉపేందర్, గణేష్, లక్ష్మణ్, రవితేజ, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: SECUNDRABAD
OS NO. 673 OF 2022

Between:
M/s Suguna Trading Company ...Plaintiffs
And
M/s Telma Pumps ... Defendants

NOTICE

To,
M/s Telma Pumps Rep by its Proprietor
Mr Abdulaleem
Aged: major, Occ: Business
Situated at Shop No.8, Door No.12-419/C/1290, Hafizbaba Nagar, Saidabad Hyderabad-500058..

Please take this notice that the above named Plaintiff has filed Suit for money Recovery Rs. 2,30,726/- against you as a Defendant and the Suit is pending in before the Hon'ble I Junior Civil Judge at Secunderabad, city Civil Court. The Hon'ble Court has posted the above Suit to dated 23/7/2025 for your appearance; you may appear either in person or through an advocate on the said date before the said court at 10.30am, failing which the Suit will be decided against you as per the law.

// BY ORDER OF THE HONOURABLE COURT //

Sd/- M ANAND KUMAR, Advocate
Flat No. 501, Manju Mansion
East Maredpally, Secunderabad
Mobile: 9666968202